ప్రజాజ్యోతి
ఆదివారం 12 ఏప్రిల్ 2026
10 పేజీలు

# కరీంనగర్

## రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

# పెద్దపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### 70 బైక్‌లు సీజ్

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి పట్టణంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. శనివారం (ఏప్రిల్ 11) ఉదయం 2





### అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో

# వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన స త్రం నిర్మాణ పనులపరిశీలన.** 2



### రాజాపూర్ సమస్యలపై

# మంత్రి శ్రీధర్ బాబును ఆశ్రయించిన గ్రామస్తులు

**ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏర్పాటు, ఇళ్ల నంబర్లపై వినతి**

**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**

సింగరేణి సంస్థ లోని ఆర్జీ-3 ఏరియాలో గల ఓసీపీ-2 విస్తరణ నేపథ్యంలో రాజాపూర్ గ్రామంలో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం గ్రామస్తులు శనివారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆశ్రయించినట్లు గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య తెలిపారు. 2



## మహనీయుల బోధనలను ఆచరిస్తేనే సమాజాన్ని మేల్కొల్పగలం 2

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్
- సమాజంలో మార్పు రాజ్యాంగ అవగాహనతోనే సాధ్యమని వాఖ్య
- బీసీ, ఎస్సీ ఐక్యతకు పిలుపు
- ప్రస్తుత రాజకీయాలపై మండిపాటు

**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** సమాజంలో స్థిరమైన మార్పు, సమానత్వం సాధించాలంటే మహనీయుల ఆలోచనలు, వారి పోరాటాల అసలు భావాన్ని లోతుగా అర్థం చేసుకోవాల్సిందేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ స్పష్టం చేశారు.

### దేశంలోనే మొదటి స్థానంలో

# కోనేరుపల్లె గ్రామం

**గ్రామ సర్పంచ్ ను అభినందించిన ఎమ్మెల్యేమేడిపెల్లి సత్యం**

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 10( ప్రజాజ్యోతి )**

చొప్పదండి మండలంలోని కోనేరుపల్లె గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం శాలువాతో ఘనంగా సత్కరించారు. 2



# పెద్దపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపల్లి సాగర్ రోడ్డులో ఈ తనిఖీలు చేపట్టారు. పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఇళ్లను మరియు వాహనాలను తనిఖీ చేశారు.తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు, ఒక ట్రాలీను పోలీసులు సీజ్ చేశారు. అలాగే బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారి వద్ద నుంచి మద్యం సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఏసీపీ జి.కృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అద్దె ఇళ్లలో నివసిస్తున్న వారి పూర్తి వివరాలను సేకరించాలని కాలనీ వాసులకు సూచించారు. అలాగే నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో

# వేగం పెంచాలి

**వేములవాడ,ఏప్రిల్,11,ప్రజాజ్యోతి** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అన్నదాన సత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆర్ అండ్ బీ అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన అన్నదాన సత్రం పనులు కొనసాగుతుండగా, శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వరరెడ్డి ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆర్ అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, ఆలయ ఇంచార్జి ఈవో అంజనారెడ్డి, డీఈ రఘునందన్, తహసీల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే మొదటి స్థానంలో

# కోనేరుపల్లె గ్రామం

(మొదటి పేజీ తరువాయి)

భారత గ్రామీణాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన 'సర్పంచ్ సంవాద్' యాప్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన "క్రీడా మిత్ర పంచాయతీ" కార్యక్రమంలో భాగంగా, గ్రామ యువతను క్రీడలవైపు మళ్లించే విధంగా కృషిచేసినందుకు ఈ అవార్డు లభించింది. యువతను ప్రోత్సహించి తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవడం ముఖ్య కారణంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోకు దేశవ్యాప్తంగా మొదటి స్థానం లభించడంతో సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు రూ.35,000 నగదు బహుమతిని అందుకున్నారు. ఈ విజయం చొప్పదండి నియోజకవర్గంతో పాటు కరీంనగర్ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిందని నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గజ్జెల తిరుపతి, పాలకవర్గ సభ్యులు, ఎంపీడీఓ వేణుగోపాల్ రావు, ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌లను కూడా అభినందించారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యం అందిస్తున్న సహకారం ప్రశంసనీయం అని కోనేరుపల్లె గ్రామ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్వోర్స్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బోధనలను ఆచరిస్తేనే సమాజాన్ని మేల్కొల్పగలం

(మొదటి పేజీ తరువాయి)

రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన విస్తృతంగా మాట్లాడారు. చిన్ననాటి నుంచే అన్యాయం, అసమానతలు తన మనసును కలచివేశాయని, ముఖ్యంగా 1988లో మంథనిలో జరిగిన ఒక దౌర్జన్య ఘటన తనలో తిరుగుబాటు భావనను రగిలించిందని గుర్తుచేశారు. ఒక నిరపరాధ వ్యక్తిని కేవలం అణచివేత భావంతో కొట్టిన సంఘటన చూసిన తర్వాత "ఇలాంటి అవమానాలు, బానిసత్వం కొనసాగకూడదు" అనే సంకల్పంతోనే తన సామాజిక, రాజకీయ పోరాటానికి శ్రీకారం చుట్టానన్నారు. తర్వాత కాలంలో మహనీయులైన బీఆర్. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలను తెలుసుకోవడం ద్వారా తన ఆలోచనలకు దిశ దొరికిందని, అట్టడుగు వర్గాల సాధికారత కోసం కృషి చేయాలనే లక్ష్యం మరింత బలపడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత వెంటనే మహనీయుల గౌరవార్థం కార్యక్రమాలు చేపట్టి, పూలే కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ద్వారా రాష్ట్రంలోనే ఒక కొత్త చైతన్యానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆ కార్యక్రమాలు రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అవగాహన పెంచేందుకు నిర్వహించామన్నారు. ఓటమి అనంతరం తనపై విమర్శలు వచ్చినప్పటికీ లక్ష్యంపై ఎప్పుడూ సందేహం కలగలేదని, మహాభారతంలోని అర్జునుడిలా లక్ష్యం స్పష్టంగా కనిపిస్తే విజయమే అంతిమ ఫలితమని వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై మండిపడిన ఆయన, ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు తిరిగి అదే ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే ధోరణి పెరుగుతుండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి, నిరుద్యోగ సమస్యలు, యువత ఆత్మహత్యలు వంటి కీలక అంశాలపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఓ యువకుడు ఉద్యోగం కోల్పోయి కుటుంబానికి అండగా నిలవలేక ఆత్మహత్య చేసుకున్న ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఇటువంటి పరిస్థితులకు బాధ్యత వహించాల్సింది ప్రజలు ఎన్నుకున్న నాయకులేనని ప్రశ్నించారు. సమాజంలో ఐక్యత అత్యంత కీలకమని, ముఖ్యంగా బీసీలు, ఎస్సీలు పరస్పరం కలిసి కట్టుగా ముందుకు సాగకపోతే వెనుకబడే పరిస్థితి మరింత పెరుగుతుందని హెచ్చరించారు. కులాల పేరుతో విభజనలు సృష్టించడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, పటేల్, గౌడ్, ముదిరాజ్, యాదవ్ లుగా ఉపవర్గాలుగా విడిపోవడం మానుకుని "బీసీ" అనే సమగ్ర గుర్తింపుతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాల, మాదిగలతో బీసీల మధ్య విభేదాలను పెంచిన చరిత్రను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహనీయుల పోరాటాలకు గతంలో అగ్రవర్ణాల మద్దతు కూడా కీలక పాత్ర పోషించిందని గుర్తుచేసిన ఆయన, సమాజంలో మార్పు కోసం అన్ని వర్గాల సహకారం అవసరమని చెప్పారు. పోరాటం చేసే ప్రతి వ్యక్తికి వెనుకనుండి మద్దతు ఇచ్చే శక్తులు ఉంటాయని, అదే సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని వివరించారు. గతంలో ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినా వాటి ఫలితాలు అట్టడుగు వర్గాలకు పూర్తిస్థాయిలో చేరలేదని, అందుకే తన పోరాటం కొనసాగుతోందన్నారు. స్థానిక రాజకీయాలపై కూడా తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన, నియోజకవర్గంలో కొద్దిమంది కుటుంబాల చేతుల్లోనే అధికారం కేంద్రీకృతమైందని, పదవులు కూడా పరిమిత వర్గాలకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. రెండున్నర సంవత్సరాల్లో ఒకే కుటుంబంలో పదవులు మార్పిడి కావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజలు రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుని ప్రశ్నించే తత్వం పెంపొందించుకుంటేనే నిజమైన మార్పు సాధ్యమని సూచించారు. మహనీయుల చరిత్రను తెలుసుకోవడం ద్వారానే చైతన్యం పెరుగుతుందని, అదే సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గం చూపుతుందని పుట్ట మధుకర్ స్పష్టం చేశారు. బీసీలు, ఎస్సీలు, ఇతర వెనుకబడిన వర్గాలు ఐక్యంగా ముందుకు వచ్చి రాజ్యాంగం చూపిన మార్గంలో నడిస్తేనే భవిష్యత్తులో సమాన హక్కులు, గౌరవం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని సామాజిక న్యాయం సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

## రాజాపూర్ సమస్యలపై

# మంత్రి శ్రీధర్ బాబును ఆశ్రయించిన గ్రామస్తులు

(మొదటి పేజీ తరువాయి)



గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని సమస్యలను వివరించినట్లు చెప్పారు. సింగరేణి ఓసీ2 విస్తరణలో భాగంగా రాజాపూర్ గ్రామాన్ని త్వరలో సేకరించి తరలించే పరిస్థితి ఉన్నందున, ప్రభావిత కుటుంబాల కోసం సెంటనరీ కాలనీలో ఆర్అండ్ఆర్ (పునరావాస) కాలనీ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న కుటుంబాలకు చెందిన ఇళ్లకు శాశ్వత నంబర్లు కేటాయించకుండా తాత్కాలిక నంబర్లతోనే కొనసాగించడం అన్యాయమని పేర్కొంటూ అర్హులందరికీ పర్మినెంట్ హౌస్ నంబర్లు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు వెల్లడించారు. ఎస్సారెస్పీ కాలువకు ఆనుకుని ఉన్న ఇళ్లకు ఇప్పటివరకు సరైన పరిహారం అందలేదని, వారికి కూడా న్యాయం చేయాలని, అలాగే సింగరేణి సేకరించని మిగతా భూములకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తుల తరపున విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సమస్యలపై మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫోన్ చేసి రాజాపూర్ గ్రామస్తుల పునరావాసం కోసం తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. మంత్రివర్యుల తక్షణ స్పందనపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ పులెల భాగ్యలక్ష్మి కొమురయ్య తెలిపారు.

## లొంకకేసారంలో

# సీసీ రోడ్ పనులు ప్రారంభం

**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** :మండలంలోని లొంకకేసారం గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో అడుగు పడింది. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిళ్ళ శ్రీనుబాబు సూచనల మేరకు గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పనులకు శ్రీకారం చుట్టగా, గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించబడ్డాయి. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఈ సీసీ రోడ్ల నిర్మాణం స్థానికులకు ఎంతో ఉపయుక్తంగా మారనుందని, వర్షాకాలంలో మట్టిరోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు తగ్గి, రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామంలో శుభ్రత, ఆరోగ్య పరిస్థితులు కూడా మెరుగుపడనున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆరెల్ళి కొమురయ్య, తీగల సమ్మయ్య, కండె పోషం, డాక్టర్ సందీప్, గ్రామ పంచాయతీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**సైదాపూర్, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి):** సైదాపూర్ మండల కేంద్రం లోని పాత బస్టాండ్ చౌరస్తా వద్ద అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అందరి మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు మొలుగూరి భూపతి మాట్లాడుతూ.అంటరానితనం, కుల వివక్ష లేని సమాజం కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మి, మహిళలకు, అణగారిన వర్గాలకు మొదటి పాఠశాలను ప్రారంభించిన మహనీయుడు పూలే అని భూపతి పేర్కొన్నారు.పూలే ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, వాటిని నిజ జీవితంలో అమలు చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, ధర్మ సమాజ్ స్థాపనలో పూలే సిద్ధాంతాలే పునాది అని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల స్థాయి జేఏసీ నాయకులుతిప్పారపు రమేష్,ex ఎంపీపీ పొడిసెట్టి వెంకటరాజం, సైదాపూర్ ఉప సర్పంచ్ నవీన్ కుమార్ గౌడ్, సైదాపూర్ గ్రామ వార్డు సభ్యుడు పొడి శెట్టి అజయ్, సామాజిక కార్యకర్త గాదపాక కుమార్ రాజా,కాసర్ల రమేష్, తోడేటి శ్రీధర్, తిప్పారపు రాకేష్ బాబు, తునికి దేవేందర్, కవంపల్లి రాకేష్ , ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు, మరియు ప్రజా సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే
# జయంతి సందర్భంగా నివాళు
### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి .ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంస్కర్త,మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి,నిత్య స్ఫూర్తిప్రదాతగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్ , వార్డ్ మెంబర్ రాములు, యువకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గానికి
# శుభాకాంక్షల వెల్లువ

**వేములవాడ,ఏప్రిల్,11:ప్రజా-జ్యోతి :** వేములవాడ ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన రాపల్లి శ్రీనివాస్ వారి బృందాన్ని బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి ప్రతిపక్షానికి వారధిలుగా సరైన పాత్ర పోషించి మీపై ఉన్న బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు ప్రతాప్ రామకృష్ణ గారు మాట్లాడుతూ అనుక్షణం ప్రజల పక్షాన పోరాడుతూ ప్రజలకు ప్రతి విషయాన్ని చేరవేసే గొప్ప పాత్ర మీడియా అని అన్నారు కౌన్సిలర్ ముత్యం మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో నాలుగు స్తంభాలలో 4th ఎస్టేట్ గా మీడియా ఉందని అన్నారు మీడియాను అసెంబ్లీ పార్లమెంట్లలో కవరేజ్ అనుమతిస్తున్నప్పటికీ మా మున్సిపల్ సమావేశానికి అనుమతించకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు రానున్న మున్సిపల్ సమావేశం లో బిజెపి పక్షాన పోరాడి మీడియాను అనుమతించేలా పోరాటం చేస్తామని అన్నారు నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ పాలకవర్గం, మరియు బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ శంకర్, శ్రీనివాస్ శ్రీనివాస్ రేగుల మల్లికార్జున్, వైభవ్ బాలరాజు కృష్ణ స్వామి రేగుల శ్రీకాంత్ లక్ష్మీరాజ్యం బోనాల శివ శేఖర్ గుడిసె మనోజ్ యశ్వంత్ పాల్గొన్నారు





## మున్సిపల్ కార్యాలయంలో
# మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు..

**వేములవాడ,ఏప్రిల్,11:ప్రజాజ్యోతి.** మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా *మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు* మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సామాజిక సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు మరియు మహిళా విద్యా ఉద్యమ మార్గదర్శకుడు. అణగారిన వర్గాల, మహిళల హక్కుల కోసం పోరాడుతూ, 1848లో పూణేలో బాలికల కోసంఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మొదటి పాఠశాలను స్థాపించారు. సమాజంలో సమానత్వం కోసం 'సత్యశోధక్ సమాజ్'ను నెలకొల్పారు. మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా
## కూరగా యలకొమురయ్యనియామకం



**వేములవాడ,ఏప్రిల్,11:ప్రజా-జ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా వేములవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరగాయల కొమురయ్య నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను, సేవా దృక్పథాన్ని గుర్తించిన అధిష్టానం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. సామాన్య ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న కొమరన్నకు జిల్లా స్థాయిలో పదవి దక్కడం పట్ల వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన PCC చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని కూరగాయల కొమురయ్య ఈ సందర్భంగా ప్రకటించారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 11( ప్రజాజ్యోతి ):** బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన..రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను శనివారం రోజున. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల పోస్టర్లను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు.. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు, కాడే శంకర్, గంటల రేణుక, భైరం కుమార్, నిజంపేట శ్రీనివాస్, జక్కుల బాబు,ల తో పాటు మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి పేట ఎస్బిఐ ఎటిఎం మిషిన్ చోరీ...

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో ఎస్బిఐ ఏటీఎం ను గత రాత్రి శుక్రవారం రాత్రి దొంగల ముఠా కొలెరో వాహనంలో వచ్చి ఎస్బిఐ ఎటిఎం తో సహా డబ్బు దాకతో దూసుకెళ్లినట్టు పోలీసుల సమాచారం ఈ విషయం తెలుసుకొని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి సంఘటన ప్రాస్థల చేరుకొని పరిశీలించి డాగ్ స్క్వాడ్ బృందాలతో బ్లూ స్టీమ్ ను రంగంలోకి దింపి వివరాలు సేకరిస్తున్న తరుణంలో పోలీసులకు నిఘా సమాచారం దేవాలయం వద్ద దొంగల ముఠా దోస్తే దోచుకెళ్లిన ఏటీఎం మెషిన్ తో పాటు డబ్బులు తీసుకెళ్లి ఖాళీ మిషనరీని అక్క పెల్లి బుగ్గ రా



మేశ్వర టెంపుల్ లో వదులు వేసినట్టు పోలీసులకు తెలిపారు. ఈ సంఘటన స్థలాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ గీతే పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. అంతారాష్ట్ర దొంగల ముఠా పని అని అనుమానం ఈ సంఘటన స్థలం పోలీసు ఎస్ఐ సిఐ దర్యాప్తు చేస్తున్నారు



## సమసమాజ స్థాపనకు స్ఫూర్తి ప్రదాత
# మహాత్మ జ్యోతిబా పూలే

**తిమ్మాపూర్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎలుక అంజనేయులు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు స్ఫూర్తి ప్రదాత,సామాజిక సంస్కరణలకు నాందికర్తగా,బడుగు బలహీన వర్గాలఉన్నతికి తన జీవితాన్ని అకింతం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే చూపిన బాటలో అందరు నడుచుకోవాలని వారి సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డుసభ్యుల కొర్రి వంశీ కనపర్తి చంద్రశేఖర్,బోయిని సతీష్ నాయకులు బొంగాని రమేష్ భీరం మహేశ్వరి,గోనెల కవిత తమ్మనవేణి బాలయ్య, అమరం అశోక్ రెడ్డి ఖాతా రవి ఎలుక రాజయ్య, పోతుగంటి అనిల్ గ్రామ సిబంది పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి

కరీంనగర్, ఆదివారం 12-04-2006

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**కొడిమ్యాల, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ telanganams.cgg.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.



## ఘనంగా మహాత్మా జ్యోతి బాపూలేజయంతి వేడుకలు,

**ఎండపల్లి,ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి:**విద్యా,చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప సామాజిక సంస్కర్త మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,అనంతరం గతంలో వర్ణ ,కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని, అటువంటి పరిస్థితుల్లో వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే దంపతులు అని కోనియాడారు. మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి,గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,బహుజన బాంధవులు, విద్యాభిమానులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు,



## విద్యకు పూలే ఆద్యుడు..
### కథలాపూర్‌లో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**కథలాపూర్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను కథలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని తకళ్ళపెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన జయంతి వేడుకల్లో సర్పంచ్ భూపెల్లి రాజగంగారం జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ కాలంలోనే భారతీయ విద్యార్థులు చదువుకోడానికి సొంత డబ్బుతో పాఠశాలను ఏర్పాటు చేసి, పాఠ్య పుస్తకాలు అందజేశారని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నేతలు,



**ఎండపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి :** మాజీ మంత్రి సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి రావడంపై, ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు, డాక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో కొండాపూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగాధరి శేఖర్,అలాగే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేస్తూ నేతలు శుభాకాంక్షలు తెలిపారు,

# బీసీ సాధికారిత సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా
# జ్యోతిబా పూలే 199 వ జయంతి వేడుకలు



**వేములవాడ,ఏప్రిల్,11:ప్రజాజ్యోతి:**మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను,సిద్ధాంతాలను ప్రభుత్వాలు చిత్త శుద్ధితో కొనసాగించాలిజ్యోతిబా పూలే కలలు నిజం కావాలంటే బీసీ జనాభన హ క్కులను,ఆత్మగౌరవన్ని ,సంక్షేమాన్ని ప్రభుత్వాలు కల్పించాలికేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ బిల్లులను,చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లను,మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాను పార్లమెంట్లో ఆమోదించాలిజనగణనలో బీసీ కులగణన చేపట్టాలి! కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి పొలాస నరేందర్ ఇంచార్జ్ తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో అట్టడుగు,బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే గారి 199 వ జయంతి వేములవాడ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మహాత్మా జ్యోతిబా పూలే జయం తి వేడుకల సందర్భంగా బీసీ సా ధికారిత సంఘం ఉత్తర తెలంగా ణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేం దర్ మాట్లాడుతూ, జ్యోతిబా పూ లే అట్టడుగు, బడుగు బలహీన వర్గాల వారు ఆర్థికంగా, సామాజి కంగా, విద్యాపరంగా, ఉపాధి, ఉ ద్యోగ పరంగా,రాజకీయంగా తది తర అన్ని రంగాల్లో ముందంజ లో ఉండాలని ఎంతో శ్రమించార ని,అహర్నిశలు కృషి చేశారు విద్య చాల విలు వైనదని, విద్య వజ్రాయుధం లాం టిదని,విద్య నేర్చుకుంటే వారి భ విష్యత్తుకి బంగారు బాట వేస్తుందని మహాత్మా జ్యోతిబా పూలే భావించి త న స్వంత ఖర్చులతో కొన్ని బడు లను కట్టించి నిరు పేదలకు విద్య నేర్పించారని,తనసతీమణిసావిత్రీ బాయి పూలే సైతం బడికి పం పించి గొప్ప విధ్యావంతురాలిని చేసి మహిళల్లో ఎంతో చైతన్యం తీసుకువచ్చార ని,సావిత్రి బాయి పూలే భారత దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయు రాలుగా ఎంతో మంది మహిళల ను విద్యావంతులుగా తీర్చి దిద్ది న ఘనత సావిత్రి బాయి పూలే దక్కిందని రాష్ట్ర బీసీ నేత పొలా స నరేందర్ అన్నారు.బీసీ సాధికారిత సంఘం పట్టణ అధ్యక్షులుతూపుకారిసత్తయ్య ,ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెం కటేష్, జిల్లా బీసీనేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్,బుర్ర దశగౌడ్,పిన్నింటిహన్మాండ్లు,మల్లారం లింగంపల్లిదేవయ్య,చింతల కోటి రామస్వామిగౌడ్,కనపర్తి సుధాకర్ ,కోరుధాల,తిరుపతి,కుంభం,రవీందర్ ,చేను,హీలపతి,ముద్రకోలలింబాద్రి,ముద్రకోలగణేష్,ముద్రకోల నర్సయ్య,కత్రోజు ప్రభాకర్, ఆర్ఎంపీడాక్టర్,రామస్వామిఓ న్నారపు దేవయ్య, తూం రాజు ధండ్ల జంపయ్య ,ఉడుతల లింగయ్య, గోగి కారి రాజు,వలిగేటి శంకర్, అద్దెంకి సత్తయ్యపాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కొడిమ్యాల, ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని విజ్ డమ్ పాఠశాలలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కడమెడ కళాసాహితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడమేడ కళాసాహితి అధ్యక్షుడు మల్లారపు రాజయ్య,కార్యదర్శి ఇనుగంటి సత్యానందం ,వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు




**రాయికల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు జడ్పీహెచ్ఎస్ అల్లీపూర్ ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, యుపిఎస్ అయోధ్య, యుపిఎస్ ఉప్పుమడుగు, అల్లీపూర్ గడికోట పాఠశాలలను, అల్లిపూర్ గ్రామ మహిళా సంఘ సభ్యలను కలిసి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు మహిళా సంఘం ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధన అందుతుందని వివరించారు.ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన సాగుతోందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పిల్లలందరినీ బడికి పంపే బాధ్యతను తల్లులు తీసుకోవాలని, గ్రామాల్లో 100% నమోదు సాధించాలని మహిళా సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మహిళా సంఘం నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి మాజీ సర్పంచ్ కన్నుమూత



ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల లోని రాచర్ల గొల్లపల్లి కి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మర్రి వెంకట్ రెడ్డి శుక్రవారం రాత్రి యశోద హాస్పిటల్ లో తీవ్ర అనారోగ్యంతో మరణించిన అతను గొల్లపెల్లి 1999 నుంచి 2003 వరకు ఇన్చార్జ్ సర్పంచ్గా కొనసాగా ఆయన మరణం పట్ల తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ మూర్తి శర్మ ,గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాశం దేవా రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



## క్లాస్ మెంట్ కుటుంబానికి నగదు వితరణ..

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల గుండారం గ్రామా నికి చెందిన లాలాదేవయ్య వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో క్లాస్మేట్ మిత్రులు తన కుటుంబానికి 5500 విరాళం అందించారు. మిత్రులు తిరుపతి దేవదాసు సురేషు అందజేశారు.

# ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాయికల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు ఇటిక్యాల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఉన్నత పాఠశాల ఆవరణలో ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఆత్మ అధ్యక్షులు కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయి రెడ్డి, విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రి గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఒక ఉద్యమం, ఒక ఆలోచన, ఒక సామాజిక విప్లవమని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అమోఘమని, కుల వివక్ష, అంటరానితన నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని కొనియాడారు. "విద్య నేర్చుకోండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. అంబేద్కర్ గారు నిజమైన దేశభక్తుడని, దేశ అభివృద్ధి ప్రజల విద్య, సమానత్వంపై ఆధారపడి ఉంటుందని ఆయన నమ్మారని వివరించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిన మహనీయుడిగా అంబేద్కర్ గారు నిలిచారని పేర్కొన్నారు. కులమత భేదాలు లేకుండా సమాన సమాజం ఏర్పడాలని ఆయన కలగన్నారు అన్నారు. అంటరానితనం అనే సామాజిక వ్యాధిని నిర్మూలించడంలో ఆయన పాత్ర అపారమని, సమాజంలో అందరూ సమానమే అన్న భావనను బలంగా స్థాపించారని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవం కలిగి ఉండాలని, వారు చూపిన మార్గంలో నడుస్తూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యతో పాటు విలువలు కూడా అలవరచుకోవాలని హితవు పలికారు. అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు అంబేద్కర్ పై పాటలు పాడిన, ఉపన్యాసాలు ఇచ్చిన వారికి బహుమతుల ప్రదానం చేసారు. అందరికి స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణి, ఆర్.యు.పి.పి జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, సమత, కవిత, లక్ష్మణ్, రాజం, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అత్తపై హత్యా యత్నం చేసిన అల్లుడి అరెస్ట్,,
## రిమాండ్ కు తరలింపు,

ఎండ పల్లివెల్గటూర్, ఏప్రిల్ 11,ప్రజా జ్యోతి :భార్యను కాపురానికి పంపడం లేదని అత్తపై విద్యుత్ షాక్ తో హత్యా యత్నం కు పాల్పడిన అల్లుడినీ పోలీసులు అరెస్ట్, చేసి రిమాండ్ కు తరలించారు వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ కథనం మేరకు, వెల్గటూర్ మండలం లోని జగదేవపేట గ్రామానికి చెందిన గాగిరెడ్డి మల్లారెడ్డి (48)కి అదే గ్రామానికి చెందిన పద్మ తో సుమారుగా 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది, వారికి ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు,అయితే వారికి గత. కొన్ని సంవత్సరాల నుండి మల్లారెడ్డి, తన భార్య పద్మతో తరచూ గొడవలు జరుగుతుండగా భర్త పెట్టే హింసను భరించలేక తన పిల్లలను తీసుకొని తన తల్లి గడ్డం రాజవ్వ ఇంటికి వెళ్ళగా, అక్కడికి కూడా మల్లారెడ్డి వెళ్లి, ఆమెను చంపుతా అని బెదిరించగా, ఆమె భయపడి రెండు నెలల క్రితం గొల్లపల్లి లోని మేనమామ ఇంటి వద్ద ఉంటుంది., దాంతో తన అత్త అయిన గడ్డం రాజవ్వ తన భార్యను కాపురానికి రాకుండా చేస్తుందని , తన అత్తను చంపితే తన భార్య తిరిగి ఇంటికి వస్తుంది అనుకోని ఎలాగైనా అత్త రాజవ్వని హత్య చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం రోజున రాత్రి అందరూ పడుకున్న తర్వాత రాజవ్వ నివాసం ఉంటున్న ఇంటి దర్వాజా ముందు రెండు ఇనుప రాడ్లకు కరెంట్ వైర్ పెట్టి,ఆ వైర్ ను కరెంట్ పోల్ కి కనెక్షన్ ఇచ్చి రాత్రి లేచి తలుపులు తీయగానే కాలు తగిలితే చనిపోయే విధంగా అమర్చినాడు ,ఇది గమనించని అత్త రాజవ్వ శనివారం రోజున ఉదయం నాలుగు గంటలకు తలుపులు తీసి రాజవ్వ కాలుకు కరెంట్ షాక్ తగిలినట్టు అనిపించగా వెంటనే సమీపంలో ఉన్న వారిని పిలిపించి జరిగిన విషయం తెలుసుకున్న రాజవ్వ అల్లుడు అయినా మల్లారెడ్డి పై ఫిర్యాధు ఇవ్వగా, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో అతని పైన కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా అతడిని అరెస్ట్ చేసి, న్యాయ మూర్తి ముందు హాజరు పరచగా, నిందితుడినీ రిమాండ్ కు తరలించటం జరిగింది.అని వెల్గటూర్

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**బుగ్గారం ఏప్రిల్ 11( ప్రజాజ్యోతి )** :బుగ్గారం మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి పూలే గారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాడారని, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ప్రత్యేకంగా సావిత్రిబాయి పూలే గారి సేవలను స్మరించుకుంటూ మహిళల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి అపూర్వమని కొనియాడారు. ఆ కాలంలోనే మహిళలను చదువు వైపు మళ్లించడం ద్వారా సమాజంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత పూలే గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**రాయికల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని మూటపెల్లి గ్రామానికి చెందిన బుడిమే నారాయణ అనారోగ్యంతో మరణించడంతో భార్య లక్ష్మికి కుటుంబ పోషణ భారమైంది. కుటుంబ యజమాని లేక ఇబ్బందిపడుతున్న కుటుంబాన్ని చూసి చలించి పోయిన కంటే అరవింద్ మున్నూరు కాపు సంఘ పెద్ద మనిషి భయ్యని అజయ్ బుడిమే నారాయణలక్ష్మి దంపతుల కూతురు గౌతమి కొడుకు రాజేష్ కి నిత్యావసర వస్తువులు అందజేశారు. వీరు మాట్లాడుతూ మీకు ఎటువంటి ఇబ్బంది కలిగిన అందుబాటులో ఉంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. సహాయం అందించిన అరవింద్,అజయ్ సర్పంచ్ కు నారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెం రమేష్ కీర్తన యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు చేసి, ప్రారంభించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,



**ఎండపల్లి, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి** పెరుగుతున్న ఎండల దృష్ట్యా, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట ప్రయాణ ప్రాంగణం వద్ద , ప్రజల సౌకర్యార్థం సొంత ఖర్చులతో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో వారు శనివారం రోజున ప్రారంభించారు. వేసవిలో అధికంగా ఉండే ఎండల తీవ్రత వల్ల ప్రజలు దాహార్తిని తీర్చుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, సామాజిక బాధ్యతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని , కాగా గత కొన్ని సంవత్సరాలుగా సొంత ఖర్చులతో స్వతహాగా సామాజిక బాధ్యతతో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న గ్రామ సర్పంచ్ జీ రెడ్డి మహేందర్ రెడ్డి కి ఆటు గ్రామస్తులు ,అభిమానుల నుండి, అభినందనలు వెలువెత్తుతున్నాయి



## స్నేహితుని జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

**గొల్లపెల్లి ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం రాఘవపట్నం గ్రామం చిన్ననాటి స్నేహితుడుమరణించినా తన స్నేహితుల గుండెల్లోనూ చేసే సేవా కార్యక్రమాల్లోనూ జీవించే ఉంటారని చాణక్య హైస్కూల్ 20172018 పదవ తరగతి (ఎస్ ఎస్ సి) బ్యాచ్ మిత్రులు నిరూపించారు అకాల మరణం చెందిన తమ ప్రియతమ మిత్రుడు లేట్ గరిగంటి అనిల్ జ్ఞాపకార్థం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఆ బ్యాచ్ మిత్రులందరూ కలిసి ఈరోజు వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కాసరపు భవాని అరవింద్ గౌడ్ మాట్లాడుతూ స్నేహితుడిపై ఉన్న మమకారాన్ని ఇలా పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమంగా మార్చడం చాలా గొప్ప విషయమని కొనియాడారు 201718 బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ తమ స్నేహితుడు అనిల్ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ఏదైనా మేలు చేయాలనే ఉద్దేశంతో అందరం కలిసి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ సుమిత్ర ఉపాధ్యాయ బృందం గరిగంటి తిరుపతి వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ఉప సర్పంచ్ సిరవేణి రవి మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి రాజిరెడ్డి పి అంజయ్య 2017 18 బ్యాచ్ మిత్రులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌పై అపార్థాలు వద్దు

**రాయికల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**:రాయికల్ మండలంలోని మైతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న డి.అక్షయ్ ఆత్మహత్య ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని టీఎస్‌జిహెచ్ఎంఏ జగిత్యాల జిల్లా ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేస్తారని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కోసం,కౌన్సిలింగ్‌ను తల్లిదండ్రులు తప్పుగా అర్థం చేసుకోవద్దని కోరారు.విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి,చదువుపై దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గంగా నర్సయ్య,ప్రధాన కార్యదర్శి బన్న, హెచ్ఎంలు రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీ భక్తాంజనేయ స్వామి కి మహాభిషేకం

**తిమ్మాపూర్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామం బజారు ఏరియాలో గల శ్రీ భక్తాంజనేయ స్వామికి మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్ ఛూలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీకాంత్ అయ్యగారు మహాభిషేకం ఘనంగా నిర్వహించారు ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి ప్రేమలత, స్వాములు నేదునూరి మల్లయ్య కళావతి, కొంపెల్లి శాంతికుమార్,గూడా కృష్ణ, తాడూరి రవి, రాజు, శనిగరపు రమేష్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు

**వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు**

**వేములవాడ,ఏప్రిల్11:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద దేశ తొలి సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్ము ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాలకు విద్యను అందించేందుకు ఆయన చేసిన ఉద్యమాలు సమాజంలో మార్పుకు దారితీశాయని, మహిళల విద్య కోసం ఆయన ప్రారంభించిన పాఠశాలలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని నాయకులు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సమానత్వ మార్గంలో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుమ్ము ఆనంద్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, నీరేటి శ్రీనివాస్, మైలారం రాము, సంటి ఏసుదాసు, మెట్ట దేవానంద్, ఆవునూరు ప్రభాకర్, ఎలుగందుల బిక్షపతి, గనికంటి ప్రభాకర్, ఎర్రెల్లి నారాయణ, గుండ థామస్, గుడిసె మనోజ్ కుమార్, మూలే కిషోర్, జింక శ్రీధర్, శేఖర్ సేనాపతి, గుండేటి రాజు, గుడిసె అరుణ్ కుమార్, చంద్రగిరి ప్రశాంత్, దోమకొండ మహేందర్, జింక రవి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే సేవలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రకటించాలి

**గంభీరావుపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని అతని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాల్సిన సమయం ఆసన్నమైనదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్శ హన్మాండ్లు అన్నారు, శనివారం రోజున గోరింటాల గ్రామంలో గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ ముదిరాజ్ అధ్యక్షత నిర్వహించిన జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్శ హన్మాండ్లు హాజరయ్యారు,జ్యోతి భా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ,అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు, పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ భారతదేశ తొలి సంఘసంస్కర్త సామాజిక న్యాయ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు,



రెండు వందల సంవత్సరాల క్రితమే సమాజంలోని అసమానతల పైన, కుల వివక్షత పైన సమసమాజ స్థాపన కొరకు పోరాడి అనేక త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర మహాత్మ జ్యోతిబాపూలే కే దక్కుతున్నదని పర్శ హన్మాండ్లు అన్నారు ,విద్య ద్వారానే అణగారిన వర్గాల అభివృద్ధి, చైతన్యం, ఆత్మగౌరవం పెరుగుతుందని బలంగా నమ్మి అనేకమైన పాఠశాలలు స్థాపించి విద్యా బోధన చేసిన మానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని పర్శ హన్మాండ్లు కొనియాడారు, పాఠశాలలు స్థాపించి సమ సమాజ స్థాపన కొరకు స్వచ్ఛంద సంస్థల స్థాపించి సమాజ చైతన్యం కొరకు అనేక గ్రంథాలు రచించిన మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే అని, ఆయన ఆశయ సాధన కొరకు ఆయనను ఆదర్శంగా తీసుకొని బీసీలు ముందు కెళ్లాలని జనాభా దామాషా ప్రకారం తమ వాట తమకే దక్కేవరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు. చట్టసభలలో బీసీ లకు రిజర్వేషన్ లేకపోవడం వలన బీసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతున్నదని చట్టసభల్లో 50% రిజర్వేషన్ల కొరకు ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాలలో చట్టసభలో మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లును తీసుకొస్తుందని అందులో బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలని పర్శ హన్మాండ్లు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, మహాత్మ జ్యోతి బాపూలే చేసిన సేవలకు గాను భారత దేశ అత్యున్నతమ అవార్డు అయిన భారతరత్న బిరుదు జ్యోతిబాపూలేకు ఇచ్చి గౌరవించాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, గోరింటాకు గ్రామ కమిటీ నాయకులు, శివంది దేవేందర్, ఈరవేణి రమేష్, లక్ష్మణ్, శ్రీమతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మహిళా సర్పంచిని అవమానించారని ఆవేదన



**శంకరపట్నం:ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో చింతగుంట గ్రామంలో మాజీ మహిళా సర్పంచ్ మాట్లాడుతూ చింతగుట్ట గ్రామంలో నూతన మొదటి మహిళ దళిత సర్పంచ్ గా పనిచేశానని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి చింతగుట్ట గ్రామానికి అంబేద్కర్ విగ్రహాన్ని ఇచ్చినట్టు తెలిపింది కానీ ఈలోపు ఎన్నికలు రావడంతో విగ్రహావిష్కరణ సాధ్యం కాలేదని తెలిపింది తర్వాత దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతన సర్పంచ్ అధికారం చేపట్టారు అంబేద్కర్ విగ్రహం కోసం స్థలం సేకరణతో పాటు అన్ని పనులు చేసిన తనను అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించలేదని అంతేకాకుండా విగ్రహ దాత రసమయి బాలకిషన్ పేరును కూడా శిలాఫలకంపై లేకపోవడం దేనికి సంకేతం అన్నారు మరియు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేరు శిలాఫలకంపై ఉంటే తాను రానని కరాకండిగా ఎమ్మెల్యే తెలిపాడని విగ్రహావిష్కరణ రోజు తనను గృహ నిర్బంధం చేశారని ఓ మాజీ మహిళా దళిత సర్పంచ్ కి ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్షమాపణ చెప్పాలని లేనిచో కుల సంఘాల నాయకులతో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు మాజీ సర్పంచ్ కు మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పొద్దుటూరు సంజీవరెడ్డి మాజీ సర్పంచులు మొరే శ్రీనివాస్ మోత్కూర్ సమ్మయ్య కిష్టారెడ్డి మాజీ ఉప సర్పంచ్ హనుమంతు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్ పట్టణంలోని జ్యోతిబా పూలే గ్రౌండ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు గోడిశల రమేశ్ గౌడ్ ముఖ్యంగా పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. గోడిశల రమేశ్ గౌడ్ మాట్లాడుతూ, జ్యోతిబా పూలే గ్రౌండ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ సహకారం అందించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు కాంస్య విగ్రహాల ఏర్పాటు జరగలేదని, వచ్చే జయంతి లోపు ఈ విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు చెప్పారు.ఉమ్మడి కరీంనగర్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు జి.ఎస్. ఆనంద్, ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ఐల ప్రసన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి రావ్ పూలే 199 వ జయంతి ఉత్సవ వేడుకలు

**చొప్పదండి ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం చొప్పదండి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జన్మదిన వేడుకలు అంబేద్కర్ చౌరస్తా చొప్పదండి వద్ద చిత్రపటానికి పూల మాలలు వేసి శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే సమాజంలోని అసమ



తలపై పోరాడి, మహిళ విద్య అభివృద్ధి కొరకు తన సొంత భార్య అయిన సావిత్రి బాయి పూలే కు విద్య ను నేర్పి మహిళల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ కొత్తూరి మహేష్ , మండల అధ్యక్షులు కదారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటూ, కౌన్సిలర్ లు చిల్ల అర్చన శ్రవణ్, రాజశేఖర్,అనూష సుమలత గంగారెడ్డి , , వెంకటేష్,కుమార్,రాజయ్య, దినకర్ , మహేష్, కళ్లేపల్లి కనుకయ్య , తోడేటి దేవిడ్ , పట్టణ ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి గోలిపెల్లి క్రాంతి,మాచర్ల రాజలింగం, కొలపురి ప్రభాకర్ ,సోమిడి అభిషేక్,కొత్తూరి యుగేందర్, కొత్తూరి కార్తీక్, వడ్లూరి అఖిల్, కొత్తూరి సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

**కొనరావుపేట,ఏప్రిల్ 11.(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బోధి యూత్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మాట్లాడుతూ అంటరానితనం కులవివక్ష లేని సమాజం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

# రైతాంగ హక్కుల కోసం 90 ఏళ్ల నిరంతర పోరాటం

### అఖిల భారత కిసాన్ సభ చరిత్రలో చైతన్యం త్యాగం విప్లవం



**ఇల్లందకుంట, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**దేశ రైతాంగ చరిత్రలో చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచే రోజు ఇది. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రతిధ్వనింపజేస్తూ, వారి హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాటం చేస్తున్న అఖిల భారత కిసాన్ సభ (AIKS) 90 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. 1936లో చిన్న విత్తనంలా నాటిన ఈ ఉద్యమం, నేడు మహా వృక్షంలా విస్తరించి కోట్లాది మంది రైతుల ఆశాకిరణంగా నిలిచింది.ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో కిసాన్ సభ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము జెండా ఆవిష్కరించి ప్రసంగించారు

**అణచివేతల మధ్య జన్మించిన ఉద్యమం**

భారతదేశంలో రైతాంగ దుస్థితి బ్రిటిష్ పాలన కాలంలో అత్యంత తీవ్రంగా మారింది. 1757 ప్లాసీ యుద్ధం తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో వ్యవసాయ రంగం క్షీణించింది. సంప్రదాయ పరిశ్రమలు నాశనం కావడంతో కోట్లాది మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడాల్సి వచ్చింది.జమీందారీ వ్యవస్థ ప్రవేశపెట్టి రైతులపై భారీ పన్నులు విధించడం వల్ల వారు అప్పుల బారిన పడి దయనీయ స్థితికి చేరుకున్నారు. మొఘల్ కాలంలో పంటలో మూడో వంతు మాత్రమే పన్నుగా ఉండగా, బ్రిటిష్ పాలనలో అది భారీగా పెరిగింది. 1770లో బెంగాల్‌లో సంభవించిన కరువు లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంది. ఇలాంటి దుర్భర పరిస్థితులే రైతాంగంలో తిరుగుబాటు స్ఫూర్తిని పెంచాయి

**లక్నోలో ఆవిర్భవించిన కిసాన్ సభ**

రైతుల సమస్యలకు జాతీయ వేదిక అవసరమని భావించిన వామపక్ష, సోషలిస్టు నాయకులు కలిసి కిసాన్ సభను ఏర్పాటు చేశారు. 1936 ఏప్రిల్ 11న లక్నోలో అఖిల భారత కిసాన్ సభ అధికారికంగా ఆవిర్భవించింది.స్వామి సహజానంద సరస్వతి మొదటి అధ్యక్షుడిగా, ప్రొఫెసర్ ఎన్.జి. రంగ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన, రైతులకు న్యాయం సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు ప్రకటించారు

**పోరాటాల పంథాలో కిసాన్ సభ**

కిసాన్ సభ చరిత్ర అనేది త్యాగాల చరిత్ర. స్వాతంత్ర్యానికి ముందు, తరువాత రైతుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు ఇది నాయకత్వం వహించింది. దేశవ్యాప్తంగా రైతాంగ చైతన్యాన్ని పెంపొందించి, సామాజిక మార్పుకు మార్గం సుగమం చేసింది

**తెలంగాణ సాయుధ పోరాటం – చరిత్రలో చిరస్థాయి గుర్తు**

1946 నుంచి 1951 వరకు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కిసాన్ సభ చరిత్రలో అత్యంత కీలక ఘట్టంగా నిలిచింది. నిజాం పాలన, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా రైతులు ఆయుధాలు ఎత్తుకుని పోరాడారు.ఈ పోరాటంలో వేలాది గ్రామాల్లో రైతులే పాలన చేపట్టి గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారు. దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచినట్లు పేర్కొన్నారు. వేలాది మంది ప్రాణత్యాగాలు ఈ ఉద్యమాన్ని మరింత శక్తివంతంగా మార్చాయి. భారతదేశంలో భూసంస్కరణలకు ఈ పోరాటం బాటలు వేసింది కారుపాకల వెంకటేశ్వర్లు, సప్పి శ్రీనివాస్, ఆరేలి ఓదేలు, సప్పి కొమరయ్య, సప్పి రాజయ్య, సప్పి రాములు, ఆరెల్లి కృష్ణ, మొగిలిపాక కుమారస్వామి, రాజమల్లు, సారయ్య, సప్పి కిరణ్, రాజు, తిరుపతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి)** మహనీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు న్యాతరి ప్రభాకర్, న్యాయ సలహాదారు కోడం అజయ్, గౌరవ సలహాదారు న్యాతరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, పూలే సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి విద్యే మార్గమని చాటి చెప్పిన మహనీయుడని పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే సహకారంతో తొలి పాఠశాలలను స్థాపించి మహిళలు, దళితులకు విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పూలే దంపతుల ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుల్తానాబాద్ పట్టణంలో జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఉపాధ్యక్షుడు చిలుక రాజేశం, రాహుల్, రాకేష్, ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, దయాకర్, ఇలయరావు, నాంపల్లి, గొర్రె వెంకటస్వామి,లక్ష్మణ్,పాల్గొన్నారు.




## నందిమేడారంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**ధర్మారం,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్):**నందిమేడారం హెలిప్యాడ్ గ్రౌండ్‌లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అకారి రాజేశం మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే సమాజంలో సమానత్వం, విద్య ప్రాధాన్యత కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. ఆయనతో పాటు వారి సతీమణి సావిత్రి బాయి చేసిన మహిళా విద్యా ప్రోత్సాహం గొప్ప విప్లవమని పేర్కొన్నారు.న్యాయవాదులుగా సమాజంలో న్యాయం నిలబెట్టడం,అణగారిన వర్గాలకు అండగా నిలవడం మన బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. సురేందర్,శ్రీనివాస్,కిరణ్ గౌడ్, ప్రమోద్, కుమార్ ప్రీమియర్ లీగ్ సీజన్2 ఫైనల్ మ్యాచ్‌కు వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలం గోరింటాలకు గ్రామంలో శనివారం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పెద్దమ్మ పెద్దిరాజులకు పట్టు వస్త్రాలు సమర్పించిన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గోరింటాల ముదిరాజ్ సంఘ బీజేపీ గంభీరావుపేట మండల అధ్యక్షులు రమేశ్ మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు ఎలంధర్ స్వామి రవీందర్ సత్యం దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ దేవరాజు నర్సింలు పాల్గొన్నారు.




## ఇల్లందకుంటలో బీజేపీ నూతన మండల కమిటీ ప్రకటన

**ఇల్లందకుంట ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):**ఇల్లందకుంట మండల భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన సంఘటనా సంరచనా పర్వం-2025 కార్యక్రమంలో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు, జిల్లా సంరచనా ప్రభారీల ఏకాభిప్రాయం మేరకు మండల స్థాయి నూతన కమిటీని ఖరారు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కమిటీలో ప్రధాన కార్యదర్శులుగా గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డిలను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డిలకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని, ఈ నియామకాలతో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లొ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో జ్యోతిరావ్ పూలే జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈరోజు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు జ్యోతిరావ్ పూలే 119వ జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సభ్యులు, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో విద్యా ప్రాధాన్యతను విస్తరింపజేసిన మహనీయుడిగా జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. ముఖ్యంగా మహిళా విద్యకు ప్రాధాన్యం ఇస్తూ తన సతీమణి సావిత్రిబాయి పూలే ను భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని గుర్తుచేశారు. మహిళలకు విద్య ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన చూపిన మార్గం ఈరోజు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన ఈ మహనీయుల సేవలను స్మరించుకుంటూ, అన్ని వర్గాల ప్రజల సహకారంతో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



**ధర్మారం,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మహాత్మా జ్యోతి రావ్ పూలే199వ జయంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దొంగతుర్తి గ్రామంలో సర్పంచ్ కొడారి మంగ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో భాగంగా పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు దళిత బహుజన సంఘాల నాయకులు మాట్లాడుతూ..

సమాజంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన పై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.పూలే తీసుకువచ్చిన అనేక సంస్కరణలు అణగారిన వర్గాల పాలిట వరంగా మారాయన్నారు.స్వేచ్ఛ, సమానత్వం కోసం పూలే చేసిన సేవలు,పోరాటాలను గుర్తు చేశారు.మహిళలకు చదువు నేర్పిస్తే సమాజం బాగుంటుందని భావించి తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా మహిళలకు చదువు నేర్పించిన ఘనత అని అన్నారు.జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరం కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం ఇటీవల అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సుంచు మల్లేశం ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంగ మహేందర్,సర్పంచులు వేల్పుల రేవతి నాగరాజు, సూర రజిత వెంకటేష్,దూడ ప్రియాంక తిరుపతి,నాయకులు ఒరేం చిరంజీవి,అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ బొమ్మగాని సతీష్,వార్డు సభ్యులు దేవి కిషోర్,నాయకులు బొల్లి నందయ్య,దేవి లావణ్య,గౌడ సంఘం నాయకులు నాడేం శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం నాయకులు మేడవేని శ్రీనివాస్,నాయి బ్రాహ్మణ సంఘం నియోజకవర్గ ఇన్చార్జ్ అమరపెల్లి నారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు ఎలగందుల అశోక్,నాయకులు సిరికొండ రవి, సిరికొండ మహేందర్, మున్నూరు కాపు సంగం నాయకులు నార కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి యువతీ పెళ్లికి మంత్రి ఆర్థిక సహాయం.

**ధర్మారం,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి న్యూస్):**ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పేదింటి యువతి మంద పూజ వివాహానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అండగా నిలిచారు. యువతిది నిరుపేద కుటుంబం కావడంతో పెళ్లి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన మంత్రి 10వేలు ఆర్థిక సహాయం శనివారం సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.అదేవిధంగా సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు తన సొంత ఖర్చులతో10 వేల విలువ గల బీరువాను పెళ్లి కానుకగా బహుకరించారు.వార్డు సభ్యులు భూతగడ్డల పుష్పలత-సురేష్ దంపతులు డ్రెస్సింగ్ టేబుల్‌ను కానుకగా అందజేశారు.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య,వార్డు సభ్యులు భూతగడ్డల పుష్పలత సురేష్,మీనుగు లావణ్య రమేష్,నెరువట్ల రవి,పార్టీ ఉపాధ్యక్షులు నెరువట్ల మల్లయ్య,ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్,కోశాధికారి చొప్పదండి మల్లేశం,ప్రచార కార్యదర్శి భూక్య సంతోష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిధుల కేటాయింపులో పక్షపాతం తగదు

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య...

**కొనరావుపేట, ఏప్రిల్.11(ప్రజాజ్యోతి)** నిధుల కేటాయింపులో పక్షపాతం ఉండవద్దని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య , అన్నారు శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కేటాయింపులో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సర్పంచుల ఉన్న గ్రామాలకు కేటాయించారని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఉంటారని కానీ కొన్ని గ్రామాలకె నిధులు కేటాయించారని నిధుల కేటాయింపుల్లో పక్షపాతం వహించారని రాష్ట్ర ప్రభుత్వ నిధులు అన్ని గ్రామాలకు కేటాయించాలని కొన్ని గ్రామాల కేటాయించడం సరికాదని ఇకనైనా వచ్చే నిధులు అన్ని గ్రామాలకు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుంటెల్లి నాగరాజు ,సర్పంచులు బొజ్జ మల్లేశం , అరవింద్ రావు , వెంకటేష్ గౌడ్ ,స్వామి దాస్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపు పరుశరాములు, ఉప సర్పంచులు నాయకులు అరే మహేందర్ కోల శ్రీనివాస్ జిన్నా అనిల్, తదితరులు పాల్గొన్నారు

## యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకే కేసిఆర్ కప్

**కొనరావుపేట,ఏప్రిల్. 11(ప్రజాజ్యోతి)** యువతలో క్రీడానైపుణ్యాన్ని పెంచేందుకే కేసిఆర్ కప్ టోర్నమెంటు నిర్వహిస్తున్నామని వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టి ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహ రావు అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను చెల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రారంభించారు. మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భముగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పేరుతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న కేసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా వ్యాప్తంగా జారుగుతుందని. గ్రామీణ యువత మరింత ఉత్సాహంగా రాణిస్తూ ముందుకు ఎదగాలనే ఉద్దేశ్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండలంలో 12 జట్లు పాల్గొంటాయని. ఇందులో గెలిచిన మొదటి విజేతకు 50 వేలు, రన్నరప్ విజేతకు 25 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంటెల్లి నాగరాజు, సర్పంచులు బొజ్జ మల్లేశం, అరవింద్ రావు, వెంకటేష్ గౌడ్ , స్వామి దాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, రాఘవరెడ్డి వంశీ కృష్ణారావు అనిల్, కోలా శ్రీనివాస్, శివతేజ రావు, వెంకన్న , భూమిరెడ్డి,నవీన్,, క్రీడాకారులు పాల్గొన్నారు.





## ఫలించిన బిజెపి నాయకుల పోరాటం సహకరించిన అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు

**వేములవాడ,ఏప్రిల్,11:ప్రజాజ్యోతి** వేములవాడ రూరల్ మండల పరిధిలోని మూలవాగు పై గత టిఆర్ఎస్ ప్రభుత్వం జయవరం గ్రామాలలో నిర్మించిన చెక్ డ్యాములు నాణ్యత మరియు ప్రణాళిక లోపం వల్ల వరదలకు శిథిలమై పరివాహక ప్రాంత రైతుల భూములు కోతకు గురియి నష్టపోగా రాబోయే వర్షాకాలంలో తిరిగి అలాంటి నష్టం జరగకూడదని రైతుల పక్షాన వేములవాడ రూరల్ బిజెపి అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలోరెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా దానికి సానుకూలంగా స్పందించి నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించిన సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**కోనరావుపేట, ఏప్రిల్.11(ప్రజా జ్యోతి)**పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారని సర్పంచ్ అంబటి చైతన్య , అన్నారు. శనివారం కోనరావుపేట మండలం శివంగలపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రం లో పోషన్ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు చెసి రక్తహినాత లెకుండా చుసుకోవాలని. పిల్లల పెరుగుదల తనిఖీ చేయాలని గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట లావణ్య, హెల్త్ సూపర్ వైజర్ సువర్ణ, ఏఎన్ఎం సరిత,ఆశా కార్యకర్త ,వివో రాజేశ్వరి ,అంగన్‌వాడీ టీచర్ పుట్టా రేణుక, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే199వ జయంతి వేడుకలు



**చిగురుమామిడి/ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి)** చిగురుమామిడి మండలం సుందరగిరి,ఉల్లంపల్లి గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల సర్పంచ్ లు జంగ శిరీష వెంకటరమణారెడ్డి ,అలువల శంకర్ లఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్య ప్రోత్సాహానికి చేసిన కృషిని వివరించారు.కుల వివక్ష నిర్మూలనకు వారు చేసిన పోరాటం సమాజానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై పృధ్విధర్ గౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,కొంకట మౌనిక,ఉపసర్పంచ్ లు మెడబోయిన రాజు ,కానవేని జితేందర్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్ నేత,ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్,కానవేణి శివకుమార్,ఎలగందుల లక్ష్మణ్, వంతడుపుల దిలీప్,పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే పూలే లక్ష్యం: సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి



**గంగాధర ఏప్రిల్ 11:(ప్రజా జ్యోతి )** అంటరానితనాన్ని రూపుమాపి, సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని నారాయణపూర్ సర్పంచ్ దీకొండ బాబా లక్ష్మి అన్నారు. శనివారం గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ బాబ లక్ష్మి మాట్లాడుతూ...పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మధు, రాజయ్య, మాధవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యాభివృద్ధికి పూలే కృషి చిరస్మరణీయం

**జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు**



**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మహిళా విద్యాభివృద్ధికి పూలే కృషి చిరస్మరణీయమనీ ఆర్జీ3 ఏరియా జీఎం సుంకర మధుసూదన్, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రామగుండం3 (ఆర్జీ3), అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం సెంటనరీ కాలనీ మార్కెట్ కూడలిలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, జీఎం కార్యాలయ ప్రాంగణంలో పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మ పూలే మహిళా విద్యాభివృద్ధి, అణగారిన వర్గాల సాధికారత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి సమాజంలో సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడని పేర్కొన్నారు. వారి ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం బి.వి. సత్య నారాయణ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట.రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల.శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు కె.ఐలయ్య, బెల్లం.శ్రీనివాస్, ఓబీసీ ఉద్యోగుల సంఘం నాయకులు నాగెల్లి. సాంబయ్య, ఇసంపెల్లి.రమేష్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాల అధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, రవి చరణ్, సునీల్ ప్రసాద్, షబ్బీరుద్దీన్, తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## పూలేకు తెలంగాణ ఉద్యమకారుల నివాళ్ళు

**రామగిరి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా రామగిరి మండలం సెంటనరీ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని, వాటిని అనుసరించడం ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్, ఉద్యమ కళాకారుడు వడ్డకొండ రవి వర్మ, కొండ సమ్మయ్య పాల్గొన్నారు.

### అర్హత లేని వారికి ఎంపీడీవో పింఛన్ ఎట్ల మంజూరు చేసినట్లు

## రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి డిమాండ్



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన దాసరి పోచమ్మ అనే వృద్ధురాలి కి కుమారుడు సింగరేణి ఉద్యోగి తల్లి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడానికి అర్హు రాలు కాదు అనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికీ గత 2017 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు పెన్షన్ మంజూరు చేశారుఎంపీడీవో వృద్ధాప్య పెన్షన్ ఎట్ల మంజూరు చేసినట్లుఅని రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు కాల్వ వేమారెడ్డి గత ఎంపీడీవోను పత్రికా విలేకరుల సమావేశంలో శనివారం రోజున ప్రశ్నించారు. అర్హత లేని వారికి పింఛన్ ఇస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన గ్రామ సెక్రెటరీ విచారణ చేపట్టారు విచారణలో వృద్ధాప్యపింఛన్ తీసుకుంటున్న దాసరి పోచమ్మ కుమారుడు సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడని సెక్రెటరీ విచారణలో తేలింది .సెక్రెటరీ వృద్ధాప్య పింఛన్ తొలగించాలని రాతపూర్వకంగా ఎంపీడీవోకు అందజేశారు .2017 సంవత్సరం నుండి. 2023 సంవత్సరం వరకు 8 సంవత్సరాల పాటు నెలకు 2016 రూపాయల చొప్పున 1,84,000 పింఛన్ మంజూరు చేశారు. అర్హత లేని వారికి పెన్షన్ మంజూరు చేసిన గత ఎంపీడీవో పై చర్యలు తీసుకొని ఇచ్చిన పెన్షన్ డబ్బులను ప్రభుత్వానికి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## దహన సంస్కారాలకు చేయుతనిస్తున్న సర్పంచ్ శంకరయ్య



**గంగాధర ఏప్రిల్ 11:(ప్రజా జ్యోతి)** గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో దుమాల దుర్గయ్య (85) హార్ట్ ఎటాక్ తో శుక్రవారం మరణించారు. ఈ సందర్భంగా దుమాల దుర్గయ్య కుటుంబ సభ్యులను శనివారం సర్పంచ్ శంకరయ్య పరామర్శించి దహన సంస్కారాలకు అయిన ఖర్చును వారి కుమారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకరయ్య మాట్లాడుతూ...గ్రామంలో ఎవరు చనిపోయినా దహన సంస్కారాలకు అయ్యే ఖర్చును మొత్తం సర్పంచి "జననీ ట్రస్ట్" ద్వారా చెల్లిస్తున్నమన్నారు. అలాగే వచ్చినటువంటి బంధువులకు ఇబ్బంది కలగకుండా ఉండాలని, దహన సంస్కారాల అనంతరం భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సర్పంచ్ చేస్తున్న సేవ కార్యక్రమాల పై ప్రజలు అభినందనల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్యవ బహదూర్ రెడ్డి, వార్డు సభ్యులు బండ అంజయ్య, దుమాల అరుణ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## శతాధిక గ్రంథకర్త మలయశ్రీకి కన్నీటి వీడ్కోలు

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి;**సుప్రసిద్ధ హేతువాద కవి, రచయిత, నాస్తికుడు, భౌతిక వాది ద్వైమాసిక పత్రిక సంపాదకుడు డా. మలయశ్రీకి కవులు కళాకారులు రచయితలు సామాజికోద్యమకారులు శనివారం అశ్రు నయనాల మధ్యన అంతిమ వీడ్కోలు పలికారు. తీవ్రమైన అనారోగ్యం కారణంగా మలయశ్రీ శుక్రవారం కరీంనగర్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అదే రోజు రాత్రి తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మలయశ్రీ అనేక ప్రక్రియల్లో రచనలు చేశారు. ఈయన రాసిన శాంతి పథము పుస్తకం ఇంటర్మీడియట్ పాఠ్యాంశంగా కొన్నాళ్లు కొనసాగింది. ఈ కార్యక్రమంలో కవులు రచయితలు వేణుశ్రీ, సరిపల్లి కృష్ణారెడ్డి, బాలసాని రాజయ్య, కూకట్ల తిరుపతి, మార్వాడి సుదర్శన్, లక్ష్మణబోధి, గంధ్ర లక్ష్మణరావు, బూర్ల వెంకటేశ్వర్లు, రంగినేని మోహనరావు, జూకంటి జగన్నాథం, కలవకుంట్ల రామకృష్ణ, సబ్బని లక్ష్మీనారాయణ, గాజోజు నాగభూషణం, బాలసాని కొమురయ్య, గుండు రమణయ్య, ఆడెపు లక్ష్మణ్,గడిపే మల్లేశం, వైరాగ్యం ప్రభాకర్, సమ్మయ్య, బుచ్చయ్య, నాస్తిక సంఘము నాయకులు జీడి సారయ్య, దళిత లేబరేషన్ నాయకులు మార్వాడి సుదర్శన్, విద్యార్థి సంఘము నాయకులు బాలసాని లెనిన్,అభిమానులుకవులు, రచయితలు తదితరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సు

## విజయవంతం చేయాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం**

**రామగిరి ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** ఈనెల 18న హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి ప్రాంగణంలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఎమ్మెల్సీ విజయశాంతి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరుకానున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలు, కళాకారులు, కవులు, ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు పాల్గొనేలా ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పే వేదికగా నిలవనుందని, ఉద్యమంలో చేసిన త్యాగాలు, సాధించిన విజయాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కార్యకర్తకు ఇది ఒక ఐక్య వేదికగా నిలుస్తుందని, ఉద్యమ విలువలను కొత్త తరాలకు చేరవేసే అవకాశం ఈ సభ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు, కళాకారులు, కవులు, విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు భారీగా హాజరై సభను విజయవంతం చేయాలని పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.







# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

**లబ్ధిదారులకు చెక్కులు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం... డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**

**రామడుగు,ఏప్రిల్11(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజక వర్గం లోని రామడుగు మండలం షానగర్ గ్రామంలో లక్ష్మి గార్డెన్స్ లో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆద్వర్యం లో లబ్ధిదారులకు చెక్కులు ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలంలోని అన్ని గ్రామాల అర్హులైన పేద మధ్యతరగతి కుటుంబాల ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ ముఖ్య మంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రామడుగు మండలం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ను రేషన్ కార్డుల తో పాటు తదితర సంక్షేమ పథకాలన్నింటినీ ప్రజలకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పిండి సత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ అన్ని గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు ప్రజా ప్రతినిధులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మెడికవర్ హాస్పిటల్ లో పేషెంట్ మృతి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి ):** కరీంనగర్‌లోని మెడికవర్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లా పెద్ద బొంకూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ (55) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. మధ్యాహ్నం సమయంలో అడ్మిట్ చేయగా, వైద్యులు పరీక్షలు నిర్వహించి స్టోన్ పెద్దగా ఉందని, స్టెంట్ వేసి ఆపరేషన్ ద్వారా తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. శ్రీనివాస్‌ను ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లగా, అనస్తీషియా ఇచ్చిన తర్వాత శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఆయనను ఐసీయూకు తరలించినట్లు చెప్పారు.తర్వాత కుమారుడు అక్షయ్‌ను లోపలికి పిలిచి, "లంగ్స్‌లోకి నీరు చేరింది, హార్ట్ ఫంక్షన్ సరిగా లేదు" అని వైద్యులు చెప్పారని తెలిపారు. మొదట ఒక డోస్ ఇచ్చామని, అది సరిపోక మరింత మోతాదులో మందు ఇస్తున్నామని వైద్యులు పేర్కొన్నారని చెప్పారు. అయితే ఆ మందు వివరాలు తమకు తెలియజేయలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు.కొంతసమయం తరువాత సీపీఆర్ ఇవ్వాల్సి వస్తోందని, లేకపోతే హార్ట్ పనిచేయడం లేదని వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. చివరికి హార్ట్ స్ట్రోక్ కారణంగా శ్రీనివాస్ మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి.శ్రీనివాస్‌కు ఎలాంటి హార్ట్ సమస్యలు ముందుగా లేవని, పూర్తిగా ఆరోగ్యంగా ఆసుపత్రికి వచ్చారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సాధారణ కిడ్నీ స్టోన్ సమస్యతో వచ్చిన వ్యక్తి ఆకస్మికంగా మరణించడం వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని వారు ఆరోపిస్తున్నారు.ఆరోగ్య కార్డు ఉన్నా రూ.30 వేల వసూలుఆరోగ్య కార్డు ఉన్నప్పటికీ సుమారు రూ.30,000 వసూలు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.




## మంచినీటికి ఆమడ

# దూరంలో ఉస్మాన్‌పూర్

- **అభివృద్ధి హడావుడిలో పరిష్కారం కాని మౌలిక సదుపాయాల సమస్యలు**
- **అమృత్ భారత్ పనుల జాప్యంతో స్తంభించిన నీటి సరఫరా**
- **"మంచినీళ్లు మహాప్రభో" అంటూ సోషల్ మీడియాలో మహిళల ఆవేదన వీడియోలు వైరల్**

**మంథని, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) :** మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు ఉస్మాన్‌పూర్‌లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చి స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. పట్టణ అభివృద్ధి పేరుతో భారీగా పనులు జరుగుతున్నాయంటూ ప్రచారం జరుగుతుండగా, వాస్తవ పరిస్థితుల్లో మాత్రం ప్రజలు ప్రాథమిక అవసరమైన మంచినీటి కోసం తల్లడిల్లాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాల కింద వరుసగా వార్డు సభలు జరుగుతున్నప్పటికీ, ప్రజల అసలు సమస్యలపై చర్యలు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. అమృత్ భారత్ పథకం కింద చేపట్టిన పనులు నెలల తరబడి కొనసాగుతూ పూర్తికాకపోవడంతో నీటి సరఫరా వ్యవస్థ దెబ్బతిన్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైపులైన్ల పనులు నిలిచిపోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల నీరు అందని పరిస్థితి నెలకొంది. ఉస్మాన్‌పూర్‌లో అయితే పరిస్థితి మరింత దారుణంగా మారి, మహిళలు "మంచినీళ్లు మహాప్రభో" అంటూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో తమ ఆవేదనను వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోజువారీ అవసరాల కోసం గంటల తరబడి నీటి కోసం ఎదురుచూడాల్సి వస్తోందని, కొన్నిసార్లు ఇతర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. పట్టణ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చాల్సిన సమయంలోనే, నీటి సమస్య మరింత విషమించడం అధికార యంత్రాంగంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజా పాలన పేరుతో సభలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ప్రజల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఉస్మాన్‌పూర్‌లో నీటి సరఫరాను పునరుద్ధరించాలని, అమృత్ భారత్ పనులను వేగవంతం చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ సమస్య మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



## పాత్రికేయ కుటుంబానికి

# ఆర్థిక సహాయం

**కూతురు పేరుమీద ఫిక్స్ డిపాజిట్**

చొప్పదండి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం పాత్రికేయుడు సంబోజి శేఖర్ కూతురైన సంబోజి భాను హర్ష పేరు మీద చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పదివేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసినట్లు గుమలాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీ నారాయణ తెలిపారు. శేఖర్ మరణం సమాజానికి తీరని లోటని,చాలా సంవత్సరాలు పత్రికా రంగంలో పనిచేసి ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా అనేక వార్తలు అందించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక వార్తలు అందించారని, తెలుగు భాష పండిత్ గా, ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పనిచేశారని అన్నారు. అనేకమంది విద్యార్థులకు చదువు నేర్పిన గురువుగా విద్యార్థులను తీర్చి దిద్దినాడని



కొనియాడారు. ఎన్నో సామాజిక సేవలు అందించారని, పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం నిర్మాణానికి ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి అని ప్రశంసించారు. వారి కుటుంబం దీనాతి దీన స్థితిలో ఉందని, వారికి ఒక కూతురు, కుమారుని మానసిక స్థితి మనుషులను గుర్తుపట్టలేని పరిస్థితి ఉండడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున వారి సేవలను గుర్తించి ఆర్థిక సాయం చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో పనిచేసిన వ్యక్తి రోడ్డున పడడం చాలా విచారకరమని, దాతలు తమరికి తోచిన విధంగా వారి కుటుంబానికి ఆర్థిక చేయాలని విజ్ఞప్తి చేశారు. విలాసాగరం అంజయ్య,సంబోజి సునీల్, యమ రమేష్, కోట శ్రీనివాస్, బత్తుల నరేష్ కళ్లెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.